క్లుప్తంగా

మాటు కాల్వకు గండి



ధర్పల్లి : అటవీ ప్రాంతం నుంచి ధర్పల్లి ఊర చెరువుకు వరదనీరు వచ్చే మాటు కాల్వకు శనివారం గండి పడింది. దీంతో గ్రామాభివృద్ధి కమిటీ సభ్యులు అప్రమత్తమై వెంటనే గండిని పూడ్చి వేశారు.

నిధులు మంజూరు చేయాలి



నిజామాబాద్‌నాగారం: అర్సపల్లిలో ఉన్న గంగపుత్ర సొసైటీ స్థలంలో హోల్ సేల్ మార్కెట్, కోల్డ్ భవనాల నిర్మాణానికి మంజూరైన రూ. 2 కోట్లు విడుదల చేయాలని గంగపుత్రుల సంఘం నాయకులు శనివారం అదనపు కలెక్టర్ మాదిరెడ్డిని కలిసి విన్నవించారు. అనంతరం వారు అదనపు కలెక్టర్‌ను సన్మానించారు. కార్యక్రమంలో గంగపుత్ర సంఘం అధ్యక్షుడు పల్లికొండ అన్నయ్య, న్యాయ సలహాదారులు దుబ్బాక రవి, గంగపుత్ర ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు మాడవేడి వినోద్ కుమార్, డీసీసీబీ డైరెక్టర్ ఆనంద్, ఎంపీటీసీ బాలగంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

ఎల్‌వోసీ అందజేత



డిచ్‌పల్లి(మోపాల్): మోపాల్ మండలం కులాస్‌పూర్ గ్రామానికి చెందిన నవీన్ చికిత్స నిమిత్తం రూరల్ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ సీఎంఆర్ఎఫ్ నుంచి రూ.లక్ష విలువ చేసే ఎల్‌వోసీని శనివారం అందజేశారు.

విజయం మనదే!



నిజామాబాద్‌నాగారం: బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డిని ఎంపీ అర్వింద్‌తో కలిసి శనివారం ఆ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ధన్‌పాల్ సూర్యనారాయణ కలిశారు. అనంతరం ఆయన కిషన్‌రెడ్డిని సన్మానించారు. ఈ సందర్భంగా నిజామాబాద్ అర్బన్‌లో చేపడుతున్న బీజేపీ కార్యక్రమాల గురించి వివరించారు. వచ్చే ఎన్నికల్లో గెలుపు సాధిస్తామని పేర్కొన్నారు.

అల్లర్లకు బాధ్యత ఎవది?



తెయూ(డిచ్‌పల్లి): మణిపూర్‌లో జరుగుతున్న అల్లర్లు, హింసకు కేంద్ర ప్రభుత్వం బాధ్యత వహించాలని తెయూ పీడీఎస్‌యూ కార్యదర్శి జయంతి డిమాండ్ చేశారు. బాధ్యులైన వారిని శిక్షించాలని కోరారు. కేంద్ర ప్రభుత్వ వైఖరికి నిరసనగా శనివారం తెయూ బాలికల వసతి గృహం వద్ద కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేశారు. కార్యక్రమంలో పీడీఎస్‌యూ జిల్లా ప్రధాన కార్యదర్శి జన్నారపు రాజేశ్వర్, తెయూ పీడీఎస్‌యూ అధ్యక్షుడు వి.సంతోష్, నాయకులు కవిత, సరోజ, సాయిరాం, అక్షయ్, శివసాయి, ఆకాష్, అశ్విత్, గంగూలి, మనోజ్ పాల్గొన్నారు.

పోడు పట్టాల పంపిణీ



సిరికొండ: మండల పరిషత్ కార్యాలయంలో పోడు లబ్ధిదారులకు పట్టా పాసుపుస్తకాలను శనివారం పంపిణీ చేశారు. కొత్తగా మంజూరైన 39 మందికి బుక్కులను అందచేశారు. వైస్ ఎంపీపీ రాజన్న, రాజేందర్, సర్పంచ్ రాజారెడ్డి, ఎంపీటీసీ సతీష్, తహసీల్దార్ గఫార్‌మియా, ఎంపీడీవో లక్ష్మీప్రసాద్, ఎమ్మార్ఐ గంగరాజం, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.



గాయత్రినగర్‌లో రోడ్డుపై ఏర్పడిన గుంతల్లో నిలిచిన వర్షపు నీరు



గుంతలమయంగా మారిన ఆర్యనగర్‌కు వెళ్లే ప్రధాన రహదారి

అధ్వానం.. గల్లీ రోడ్లు



సాయినగర్‌లో..

వర్షాకాలం ప్రారంభమైందంటే చాలు నిజామాబాద్ నగర వాసులకు ఇబ్బందులు మొదలైనట్లే. గల్లీల్లో ప్రధాన రోడ్లపై ఏర్పడ్డ గుంతల్లో వర్షపు నీరు చేరడంతో ఇటు వాహనదారులు అటు పాదచారులు తీవ్ర అవస్థలు పడుతున్నారు. గాయత్రినగర్, సాయినగర్, ఆర్యనగర్, వినాయక్‌నగర్ అమరవీరుల స్తూపం, బ్యాంక్ కాలనీ, మహాలక్ష్మీ నగర్‌లకు వెళ్లే ప్రధాన రోడ్లు గుంతలమయంగా మారాయి. అధికారులు స్పందించి రోడ్లపై ఏర్పడ్డ గుంతలను పూడ్చాలని నగరవాసులు కోరుతున్నారు.

–సాక్షి స్టాఫ్ ఫొటోగ్రాఫర్, నిజామాబాద్



బ్యాంక్ కాలనీకి వెళ్లే రహదారి దుస్థితి..



మహాలక్ష్మీనగర్ కాలనీ ప్రధాన రోడ్డులో నిలిచిన వర్షపునీరు

ఉద్యోగ భద్రత కల్పించాలి

డిచ్‌పల్లి(మోపాల్): ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేస్తూ పంచాయతీ కార్మికులు 17 రోజులుగా సమ్మె చేస్తున్నా రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోకపోవడం శోచనీయమని సీఐటీయూ జిల్లా కార్యదర్శి నూర్జహాన్ పేర్కొన్నారు. ప్రభుత్వ వైఖరిని నిరసిస్తూ శనివారం మోపాల్‌లో కార్మికులతో కలిసి ఆమె భిక్షాటన చేశారు. కార్యక్రమంలో నాయకులు, జీపీ కార్మికులు నందు, శ్రీనివాస్, ప్రదీప్, మహిపాల్, లక్ష్మి, రాజమణి, సాయమ్మ, పోచవ్వ, గంగవ్వ, పోశెట్టి, సావిత్రి, గంగారాం పాల్గొన్నారు.

సిరికొండ: కార్మికుల సమ్మెకు రైతుకూలీ సంఘం జిల్లా నాయకుడు సాయారెడ్డి సంఘీభావం తెలిపారు. కార్యక్రమంలో కార్మికులు ఆశన్న, ముత్తవ్వ, లింభన్న, సాయవ్వ పాల్గొన్నారు.

ఇందల్వాయి: మండలంలోని నల్లవెల్లి పంచాయతీ పారిశుధ్య కార్మికులకు సర్పంచ్ విజయ లక్ష్మారెడ్డి రెయిన్ కోట్, డ్యూటీ డ్రెస్‌లను అందించారు. కార్యదర్శి లావాణ్య, కారోబార్ రాజన్న పాల్గొన్నారు.



మోపాల్‌లో భిక్షాటన చేస్తున్న కార్మికులు

ధర్పల్లి: కార్మికుల సమస్యల పరిష్కారం కోసం వచ్చే నెల 4న హైదరాబాదులోని ఇందిరాపార్క్ వద్ద జరిగే ధర్నాను విజయవంతం చేయాలని ఐఎఫ్‌టీయూ జిల్లా నాయకులు రాజేశ్వర్ పిలుపునిచ్చారు. ధర్పల్లిలో శనివారం గ్రామపంచాయతీలు కార్మికులు చేపట్టిన నిరవధిక సమ్మెకు ఆయన మద్దతు ప్రకటించారు. ఐఎఫ్‌టీయూ జిల్లా కార్యదర్శి రమేష్ కార్మికులు సంతోష్,సాయినాథ్, భోజన్న, గంగాధర్ ,సులోచన, రాములు తదితరులు పాల్గొన్నారు.



సిరికొండలో..



ధర్పల్లిలో పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న ఐఎఫ్‌టీయూ నాయకులు

సమన్వయంతో పని చేయాలి



ధర్పల్లి: ఎన్నికల్లో విధులు సక్రమంగా నిర్వహించేందుకు అధికారుల సమన్వయంతో పని చేయాలని ఎంపీడీవో లక్ష్మన్ బీఎల్‌వోలకు సూచించారు. స్థానిక జెడ్పీ హైస్కూల్లో శనివారం బూత్ స్థాయి అధికారులకు శిక్షణ తరగతులు నిర్వహించారు. కార్యక్రమంలో తహసీల్దార్ గంగాసాగర్ తదితరులు పాల్గొన్నారు.

యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడి నియామకం

డిచ్‌పల్లి: మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా చౌకి వెంకటేష్‌ను నియమించారు. మేరకు యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు విక్కీ యాదవ్ శనివారం ఆయనకు నియామకం పత్రం అందజేశారు. కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు రామర్తి గోపి, జిల్లా ఇన్‌చార్జి దిలీప్‌రెడ్డి, రూరల్ అధ్యక్షుడు ఉమ్మాజి నరేష్ పాల్గొన్నారు.

యాదవ యుద్ధభేరి పోస్టర్ ఆవిష్కరణ



నిజామాబాద్‌నాగారం: హైద్రాబాద్‌లో వచ్చే నెల 13న నిర్వహించనున్న యాదవ యుద్ధభేరి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని రాష్ట్ర విద్యావంతుల వేదిక అధ్యక్షుడు చలకాని వెంకట్‌యాదవ్ కోరారు. శనివారం నిజామాబాద్‌లో ఆయన అందుకు సంబంధించిన పోస్టర్లను ఆవిష్కరించారు. కార్యక్రమంలో నిజామాబాద్ జిల్లా అఖిల భారత యాదవ మహాసభ అధ్యక్షులు మంజుల యాదవ్, వివిధ మండలాల అధ్యక్షులు తిరుపతి యాదవ్, రవీందర్ యాదవ్, గణేష్ యాదవ్, మహేష్ యాదవ్, జనార్దన్ యాదవ్, పోచయ్య యాదవ్, నవీన్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

బదిలీపై వెళ్లడం బాధాకరం



ఆర్‌డీవో రవిని సన్మానిస్తున్న రేషన్ డీలర్లు

నిజామాబాద్‌నాగారం: బదిలీపై వెళ్తున్న నిజామాబాద్ ఆర్‌డీవో రవిని శనివారం రేషన్ డీలర్ల సంక్షేమ సంఘం గౌరవ అధ్యక్షుడు పోల్కం గంగాకిషన్, కార్యదర్శి పార్థ సారధి కోశాధికారి, ఖమర్ ఖాన్, నగర కార్యదర్శి ప్రవీణ్ యాదవ్ తదితరులు సన్మానించారు. బదిలీపై వెళ్లడం బాధాకరం అని వారు పేర్కొన్నారు.

ఎస్సైకి సన్మానం



ఎస్సైని సన్మానిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

సిరికొండ: నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఎస్సై రమేష్‌ను బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు శ్రీనివాస్, సర్పంచ్‌లు గంగాదాసు, రాజు, అన్సర్, సంతోష్ రెడ్డి, రాజకిషన్, నాగేష్, రూపేష్, గణేష్ సన్మానించారు.

బాధ్యతల స్వీకరణ



ఎల్.రాము

డిచ్‌పల్లి(మోపాల్): మోపాల్ పోలీస్‌స్టేషన్ ఎస్సైగా ఎల్.రాము శనివారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ పని చేస్తున్న మహేష్ రూరల్ పోలీస్ స్టేషన్‌కు బదిలీ అయ్యారు.

రైళ్లపై రాళ్లదాడి చేస్తే కఠిన చర్యలు



ఖలీల్‌వాడి: రైళ్లపై రాళ్లదాడి చేస్తే చట్టం ప్రకారం కేసు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకుంటామని ఆర్‌పీఎఫ్ సీఐ సుబ్బారావు పేర్కొన్నారు. డిచ్‌పల్లి రైల్వేస్టేషన్ పరిసర ప్రాంతాల్లో ఉన్న షాపు యజమానులు, అందులో పని చేస్తున్న వర్కర్లు, విద్యార్థులకు అవగాహన కల్పిస్తూ రైళ్లపై రాళ్లు వేసే వారి వివరాలు పోలీస్ స్టేషన్ లేదా రైల్వే అధికారులకు సమాచారం ఇవ్వాలని కోరారు. కొంత కాలంగా డిచ్‌పల్లి రైల్వే స్టేషన్‌లో కొందరు రాళ్ల దాడులకు పాల్పడుతున్నట్లు మాదృష్టికి వచ్చిందని ఆయన పేర్కొన్నారు.

దాశరథికి పలువురి నివాళి

నిజామాబాద్‌నాగారం/ఖలీల్‌వాడి/సిరికొండ: కవి, రచయిత దాశరథి కృష్ణమాచార్య జయంతి సందర్భంగా శనివారం తెలంగాణ రచయితల వేదిక(తెరవే) జిల్లా అధ్యక్షుడు ప్రేమ్‌లాల్, ప్రధాన కార్యదర్శి వేముల శేఖర్, కార్యదర్శి ప్రకాష్, మురళీధర్ వినాయక్‌నగర్‌లోని కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. జిల్లా కోర్టు బార్ కౌన్సిల్ హాల్‌లో నిజామాబాద్ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు దేవదాస్, ఉపాధ్యక్షుడు ఆశ నారాయణ, ప్రధాన కార్యదర్శి భాగి చరణ్, అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లీడర్ యెండల ప్రదీప్, న్యాయవాదులు రాజ్ కుమార్ సుబేదార్, మానిక్ రాజు, జగన్ గౌడ్,పి రవిరాజా దాశరథి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. సిరికొండ సత్యశోధక్ పాఠశాల ప్రిన్సిపాల్ నర్సయ్య దాశరథి చిత్రపటం వద్ద నివాళులర్పించి ఆయన సేవలను కొనియాడారు.



దాశరథి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న తెరవే సంఘం నాయకులు



నిజామాబాద్ బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో..



సిరికొండలో..

దోషులను శిక్షించాలి



డిచ్‌పల్లిలో కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం చేస్తున్న సీపీఐ(ఎంఎల్) ప్రజాపంథా నాయకులు

డిచ్‌పల్లి: మణిపూర్‌లో గిరిజన మహిళలపై జరిగిన అత్యాచారం, హింసకు పాల్పడిన దోషులను శిక్షించాలని సీపీఐ(ఎంఎల్) ప్రజాపంథా మండల కార్యదర్శి మురళి పేర్కొన్నారు. అల్లర్ల పట్ల కేంద్ర ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరిని నిరసిస్తూ శనివారం డిచ్‌పల్లిలో కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేశారు. కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు రాజేందర్, లక్ష్మి, గంగాధర్, సుమన్, మహేష్, రవి, దుర్గ తదితరులు పాల్గొన్నారు.

చర్యలు తీసుకోవాలి

ఖలీల్‌వాడి: మణిపూర్‌లో మహిళలను నగ్నంగా ఊరేగించి అత్యాచారానికి పాల్పడ్డ వారిపై చర్యలు తీసుకోవాలని అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా) ఆధ్వర్యంలో శుక్రవారం చేపట్టిన నిరసన కార్యక్రమానికి సంబంధించి హిందూ జేపీసీ పేరుతో ఒక బీజేపీ నాయకుడు సోషల్ మీడియాలో కార్యక్రమాన్ని నిరసిస్తూ పోస్ట్ చేయటం పట్ల మహిళలను కించపరిచినట్లేనని ఆయనపై చర్యలు తీసుకోవాలని వన్‌టౌన్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. కార్యక్రమంలో ఐద్వా మహిళ సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు అనిత, సుజాత, నాయకురాలు లావణ్య, కళావతి పాల్గొన్నారు.



ఐద్వా ఆధ్వర్యంలో వన్‌టౌన్‌లో ఫిర్యాదు..

ఘనంగా పల్లకీ సేవ

నిజామాబాద్ సిటీ: నగరంలోని జెండా బాలాజీ మందిరంలో శనివారం రాత్రి స్వామివారిని పల్లకీ సేవ ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. అనంతరం భక్తులకు ప్రసాద వితరణ చేశారు.



జెండాబాలాజీ పల్లకీసేవ

ఉద్యోగాలను రెగ్యులర్ చేయాలి



సుభాష్‌నగర్: ఉద్యోగాలను రెగ్యులర్ చేయాలని అవుట్‌సోర్సింగ్ ఉద్యోగులు డిమాండ్ చేశారు. హైదరాబాద్‌లో ఆదివారం నిర్వహించనున్న అవుట్‌సోర్సింగ్ ఉద్యోగుల మహాసభకు సంబంధించిన వాల్‌పోస్టర్లను స్థానిక కలెక్టరేట్‌లో శనివారం ఆవిష్కరించారు.

బంగారం ధరలు (10గ్రాములు)

24 క్యారెట్స్	61,000	వెండి (కిలో)	77,600
22 క్యారెట్స్	56,240		

– నిజామాబాద్ బిజినెస్

మాంసం ధరలు (రూ.)

చికెన్	ధరలు (కిలోకు)	డ్రెస్స్‌డ్	220
		లైవ్	180
స్కిన్‌లెస్	260	మటన్	800

కూరగాయల ధరలు (రూ.)

	హోల్‌సేల్	రిటైల్		హోల్‌సేల్	రిటైల్
టమాట	100	130	క్యాప్సికం	60	80
బెండకాయ	40	60	గాజరుగడ్డ	35	60
బీరకాయ	50	70	పచ్చిమిర్చి	70	100
దొండకాయ	15	30	దోసకాయ	20	40
బీర్నీసుకాయ	70	100	ఆలుగడ్డ	17	30
కాకరకాయ	35	60	గోబిగడ్డ	15	30
వంకాయ	15	30	గోబిపువ్వు	35	50
పాలకూర	40	60	బీట్‌రూట్	30	50
మెంతికూర	60	80	కరివేపాకు	40	60
కొత్తిమీర	40	60	చామగడ్డ	40	60
పుదీనా	40	60	గోరుచిక్కుడు	40	60

– ఇందూరు

వెండితెర తెలుగు/హిందీ/ఇంగ్లిష్



ఉషా ప్రసాద్ మల్టీప్లెక్స్ (గీతా ఏషియన్)

స్క్రీన్-1 ఓపెన్‌హైమీ(ఇంగ్లీష్)2డీ-10.00, 7.00,10.30
హిడింబ(తెలుగు)-1.30
సామజవరగమన(తెలుగు)-4.30

స్క్రీన్-2 బేబి-2023(తెలుగు)-10.00,4.40
ఓపెన్‌హైమీ(ఇంగ్లీష్)2డీ-1.10
హిడింబ(తెలుగు)-7.40
సామజవరగమన(తెలుగు)-10.30

స్క్రీన్-3 హిడింబ(తెలుగు)-10.20
బేబి-2023(తెలుగు)-1.00,7.30, 10.40
ఓపెన్‌హైమీ(ఇంగ్లీష్)2డీ-4.00

పీవీఆర్ మల్టీప్లెక్స్ (వేణు మాల్)

స్క్రీన్-1 బార్బీ(ఇంగ్లీష్)-10.35
హెర్‌చాప్టర్-1(తెలుగు)-1.15
బేబి(తెలుగు)- 3.40,7.10, 10.40

స్క్రీన్-2 ఓపెన్‌హైమీ(ఇంగ్లీష్)-10.30,2.30, 6.30,10.30

స్క్రీన్-3 బేబి(తెలుగు)-10.40
బార్బీ(ఇంగ్లీష్)-2.10,7.40
అన్నపూర్ణ ఫొటో స్టూడియో(తెలుగు)-4.50
మిషన్ ఇంపాజిబుల్(ఇంగ్లీష్)-10.20

స్క్రీన్-4 హత్య(తెలుగు)-10.50 7.30
సామజవరగమన(తెలుగు)-1.35
హిడింబ(తెలుగు)-4.35,10.15

దేవి	మహావీరుడు(తెలుగు)
నటరాజ్	హత్య(తెలుగు)
లలితామహల్	సామజవరగమన(తెలుగు)
విజయ్	బేబి

సంక్షిప్తం

దరఖాస్తుల గడువు పొడిగింపు

నిజామాబాద్‌అర్బన్: గిరిరాజ్ కళాశాలలో అతిథి అధ్యాపకుల నియమకానికి సంబంధించి దరఖాస్తుల గడువును 25వ తేదీ వరకు పొడిగించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ రాంమోహన్‌రెడ్డి తెలిపారు. 26న కళాశాలలో నిర్వహించే ఇంటర్వ్యూ, డెమోకు హాజరు కావాలని కోరారు.

ఆర్థిక సహాయం

ఇందల్వాయి: ఇందల్వాయి గ్రామానికి చెందిన తలారి రాణి అనే మహిళకు చికిత్స నిమిత్తం అదే గ్రామానికి చెందిన యువతరం యూత్ సభ్యులు రూ. 10 వేలు ఆర్థిక సహాయం అందించారు. యూత్ అధ్యక్షుడు శివ, ఉపాధ్యక్షుడు ప్రవీణ్, సభ్యులు ఉన్నారు.

భూ సమస్యలు పరిష్కరించాలి

సిరికొండ: మండల కేంద్రంతో పాటు గడ్కోల్‌లో నెలకొన్న భూ సమస్యలను పరిష్కరించాలని అదనపు కలెక్టర్ యాదిరెడ్డిని సీపీఐఎంఎల్ ప్రజాపంథా నాయకులు ప్రభాకర్, దేవరాం, రామకృష్ణ, కిషోర్ కోరారు.

తక్కువ పనులకు ఎక్కువ బిల్లులు

సిరికొండ: కొద్ది పాటి పనులు చేసి ఎక్కువ నిధులు డ్రా చేస్తున్నారని సిరికొండకు చెందిన పలువురు ఆరోపించారు. సిరికొండ పంచాయతీ కార్యాలయంలో శనివారం గ్రామ సభ నిర్వహించారు. రోడ్ల కోసం జెడ్పీ నుంచి రూ. 3 లక్షలు మంజూరు కాగా పనులు సరిగా చేయకుండానే నిధులను మింగేశారని వాపోయారు. అవినీతి ఎక్కడా జరగలేదని సర్పంచ్ రాజారెడ్డి తెలిపారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ రామకృష్ణ, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

ఆలయ అభివృద్ధికి విరాళం

ఇందల్వాయి: ఇందల్వాయిలో ఉన్న జగదాంబ సేవాలాల్ మారాజ్ ఆలయ అభివృద్ధికి హైదరాబాద్‌కి చెందిన రెహమాన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో రూ. 20 వేలు విరాళం ఇచ్చినట్లు ఆలయ పూజారి శివరాం మారాజ్ తెలిపారు.

చెరువు అలుగు కబ్జాపై రైతుల ఆగ్రహం

మోపాల్: మండలంలోని కులాస్‌పూర్ తండాలో చెరువు అలుగును ఓ రైతు కబ్జా చేయడంతో ఎగువ ప్రాంతంలోని పంట పొలాలు ప్రతిఏటా నీట మునుగుతున్నాయని రైతులు వాపోతున్నారు. అలుగు భూమిని కబ్జా చేయడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. అధికారులు స్పందించి అలుగు కబ్జా నుంచి రక్షించాలని స్థానికులు కోరారు.

హింసను అరికట్టడంలో కేంద్రం విఫలం

ఖలీల్‌వాడి: మణిపూర్ రాష్ట్రంలో జరుగుతున్న హింసను అరికట్టడంలో కేంద్ర ప్రభుత్వం విఫలమైందని బహుజన లెఫ్ట్ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ దండి వెంకట్ ఆరోపించారు. హింసకు నిరసనగా బహుజన, వామపక్ష ప్రజా సంఘాల ఆధ్వర్యంలో స్థానిక ధర్నాచౌక్‌లో మణిపూర్ రాష్ట్ర ప్రభుత్వ దిష్టి బొమ్మను దహనం చేశారు. కార్యక్రమంలో బహుజన మహిళా సంఘం రాష్ట్ర కన్వీనర్ సబ్బని లత, ఏఐఎఫ్ డీఎస్ జాతీయ కన్వీనర్ మైత్రి రాజశేఖర్, బీఎల్‌పీ జిల్లా కన్వీనర్ కె.మధు, ఎంసీపీఐయూ జిల్లా కార్యదర్శి కె.శ్రీనివాస్, బీసీపీ జిల్లా కార్యదర్శి డి.మల్లిఖర్జున్, బీఈఎల్‌ఎఫ్ జిల్లా కన్వీనర్ శ్రీమాన్, బీఎల్‌టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి మేకల రాజేందర్, బహుజన మహిళా సంఘం జిల్లా అధ్యక్షురాలు గీతాంజలి, నాయకులు ఆకుల సుజాత, బహుజన శ్రామిక మహిళా సంఘం జిల్లా కన్వీనర్ ఆశా బాయి, జిజాబాయి, సుశీల బాయి, మమతా, బీఎల్‌పీ నగర నాయకులు హైమద్ హుస్సేన్ పాల్గొన్నారు.